ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 39.9 । కనిష్ఠం : 34.0
ANDHRAJYOTHY 5
వనపర్తి జిల్లా వార్తలు
శనివారం 13 ఏప్రిల్ 2024

ఆపరేషన్ ఆకర్ష్

పార్లమెంట్ ఎన్నికల వేళ పాలమూరు సెగ్మెంట్‌లో కాంగ్రెస్ ఎత్తుగడ

- తెరవెనుక చక్రం తిప్పుతున్న ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి
- నారాయణపేటలో బీజేపీ నుంచి చేరికలకు ప్రోత్సాహం
- సీఎం సొంత జిల్లా కావడంతో విజయం సాధించడంపై ప్రత్యేక దృష్టి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభీ మోగించిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెజారిటీ సీట్లు సాధించేందుకు ఉవ్విళ్లూరుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని గ్యారెంటీ పథకాలను అమల్లోకి తేవడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడానికి ఆపరేషన్ ఆకర్ష్‌ను చేపట్టింది. అన్ని జిల్లాల్లో ముఖ్యమైన, సీనియర్ నాయకులను పార్టీలోకి చేర్చుకుంటూ.. పూర్వవైభవం తెచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పోటీదారులుగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఉండగా.. కాంగ్రెస్, బీజేపీ స్థాయిలో బీఆర్ఎస్ ఇంకా ప్రచారంలో వేగం పెంచలేదు. పాలమూరు స్థానం నుంచి బీజేపీ టికెట్ ఆశించిన మాజీ ఎంపీ, ఆ పార్టీ నాయకుడు ఏపీ జితేందర్‌రెడ్డి.. డీకే అరుణకు టికెట్ దక్కడంతో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుంచి ఆయనకు రెండు సార్లు గెలిచిన అనుభవం ఉంది. ఒకసారి బీజేపీ నుంచి గెలవగా.. మరోసారి బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. పలు ఎన్నికల్లో బీజేపీ తరఫున స్టార్ క్యాంపెయినర్‌గా ఉండి.. విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి కొందరు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అయితే పాలమూరు స్థానంలో గత ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించగా.. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన డీకే అరుణ రెండో స్థానంలో నిలిచారు. ఈసారి ఎలాగైనా గెలవాలనే పట్టుతో ఉన్న ఆమె ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన సర్వేలు, అంచనాల ప్రకారం ఈ స్థానంలో నెక్ టూ నెక్ ఫైట్ ఉంటుందని సమాచారం. అందుకే ఏ పార్టీ కూడా ఎన్నికను సులువుగా తీసుకోవడం లేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కోస్గిలో బహిరంగ సభ నిర్వహించగా.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కూడా సభలో పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సమయంలో.. ఇటీవల కొడంగల్‌లో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం కూడా ఏర్పాటు చేశారు. ఈ నెల 15న నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే జనజాతర సభలో మరోసారి పాల్గొననున్నారు. సమీపంలో బలమైన ప్రత్యర్థి ఉన్నందుకే కాంగ్రెస్ పార్టీ ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు.

కీలక నాయకుల రాజీనామా..

బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ప్రజాప్రతినిధిగా పలుమార్లు గెలిచింది. ఆమెది గద్వాల కాగా.. పుట్టి, పెరిగిన ప్రాంతం మాత్రం నారాయణపేట జిల్లా ధన్వాడ. ఇక్కడ ఆమెకు బంధువర్గంతో పాటు పుట్టింటి తరఫు వారు కూడా రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. ఈ జిల్లా పరిధిలో కొంత తమకే బలం ఉంటుందని బీజేపీ నాయకులు భావిస్తుండగా.. అన్ని పార్టీలు, అభ్యర్థులు అంతర్గతంగా సర్వేలు నిర్వహించుకుంటూ ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. సీఎం ప్రాతినిధ్యం వహించే కొడంగల్‌లో తమకు బంపర్ మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల కొడంగల్‌లో ప్రచారం విషయంలో రేవంత్‌రెడ్డి, డీకే అరుణ మధ్య మాటల యుద్ధం కూడా నడిచిందని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో నారాయణపేటలో ఆపరేషన్ ఆకర్ష్‌ను కాంగ్రెస్ చేపడుతోంది. బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు జితేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకుడు, నారాయణపేట నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన రతంగ్ పాండురెడ్డి బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతోపాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్ కూడా రాజీనామా చేశారు. జితేందర్‌రెడ్డి అనుచరుడిగా పేరున్న మక్తల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసిన మదిరెడ్డి జలంధర్ రెడ్డి కూడా రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. జితేందర్‌రెడ్డి గురువారం నారాయణపేటలో పర్యటించిన రోజు రాత్రే ఈ రాజీనామాలు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. వారంతా కాంగ్రెస్‌లో చేరతారా? లేదా? అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ తమ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు మాత్రం ప్రకటించారు.

సీఎం సభలో చేరికలు?

రాజీనామా చేసిన నాయకులతోపాటు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు కూడా పలువురు ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే కాంగ్రెస్ జన జాతర సభలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అందులో అందరూ చేరుతారా? లేక ఒకరిద్దరు మాత్రమే పార్టీ కండువా కప్పుకుంటారా? అనేది తేలాల్సి ఉంది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని చెప్పొచ్చు. ప్రధానంగా ముఖ్య నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ప్రత్యర్థులను దెబ్బతీయాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే బూత్ లెవల్ ఏజెంట్ల దగ్గర నుంచి సామాజిక, వ్యాపార, మహిళ వర్గాల వారీగా అభ్యర్థులు బలంగా ప్రచారం చేస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి విడుదల చేసిన మీ మాట.. మా మేనిఫెస్టోపై సూచనలు స్వీకరించారు. ఆ లోకల్ మేనిఫెస్టోను కూడా జన జాతర సభలో ప్రకటించే అవకాశం ఉంది.



పగలు ఎండ..
సాయంత్రం వాన

- ఉక్కపోత నుంచి ఊరట
- పిడుగుపాటుతో మహిళ మృతి


పిడుగు పాటుతో మృతి చెందిన మహిళ శవం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మహబూబ్‌నగర్/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/అచ్చంపేట/వనపర్తి అర్బన్/ఉప్పునుంతల, ఏప్రిల్ 12 : కొన్ని రోజులుగా ఎండల తీవ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో ఇళ్ల ఉంచి బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. కానీ, శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వర్షాలు కురిశాయి. ఉప్పునుంతల మండలంలో ఓ మహిళ పిడుగుపాటుతో మృతి చెందింది. అయినా కొన్ని జిల్లాలో 40 డిగ్రీల కంటే ఉష్ణోగ్రత మాత్రం తగ్గడం లేదు. నాగర్‌కర్నూలు జిల్లాలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి తీవ్ర ఎండల నుంచి వాతావరణం చల్లబడింది. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఐదు గంటలకు మొదలైన వర్షం దాదాపు గంటన్నర పాటు కురిసింది. నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో 5.8 మిల్లీ మీటర్ల వర్షం కురువగా మండల పరిధిలోని కుమ్మెరలో 3.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. అకాల వర్షం కారణంగా పట్టణంలోని చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలోని ఉప్పునుంతల మండలం కొరటికల్, వెల్టూరు, తాండూరు గ్రామాలతో పాటు అచ్చంపేట మండలం పుల్జాల, హాజీపూర్ అచ్చంపేట పట్టణలో వర్షం కురిసింది. ఉప్పునుంతల మండలం పిడుగుపాటుకు ఒక మహిళ మృతి చెందింది.

తాడూరులో పిడుగు పాటు..


ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన గుండమోని శ్యామల(34) పిడుగుపాటుతో మృతి చెందినట్లు ఆర్ఐ రాజేశ్వర్‌రెడ్డి గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆమె తన పొలంలో పనులు చేస్తున్నారు. అదే సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం వస్తుండటంతో పక్కనే ఉన్న చెట్టు కిందకు వెళ్లింది. చెట్టు మీద పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. వర్షం తగ్గిన తరువాత చిన్న కుమారుడు పొలానికి వెళ్లగా చెట్టు కింద తల్లి మృతి చెందినట్లు గుర్తించాడు. వెంటనే కుటుంబ సభ్యులతో పాటు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో ఆర్ఐ రాజేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతురాలికి ముగ్గురు కుమారులతో పాటు భర్త పర్వతాలు ఉన్నారు.

తగ్గని ఉష్ణోగ్రతలు..

జోగుళాంబ గద్వాల జిల్లా అయిజలో 40.9, ధరూర్‌లో 40.6, అలంపూర్, వడ్డేపల్లిలలో 40.1 డిగ్రీలు నమోదైంది. గద్వాల, రాజోలిలలో 40, మల్దకల్‌లో 39.9, కేటీదొడ్డిలో 39.7, ఇటిక్యాలలో 39.6, ఉండవెల్లిలో 39.1, మానవపాడులో 38.3, గట్టులో 38.5 డిగ్రీలు నమోదు అయ్యింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 నుంచి 26 డిగ్రీల మధ్య నమోదైంది. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లిలో 40.8 డిగ్రీలు, పాన్‌గల్, చిన్నంబావిలలో 40.3, శ్రీరంగాపూర్ 39.9, పెబ్బేరు 39.6, వనపర్తి 39.5, పెద్దమందడి 39.4, ఆత్మకూరు 39.3, గోపాల్‌పేట 39.2, ఖిల్లాఘణపూర్ 39.8, శ్రీరంగాపూర్, మదనాపూర్ 39.8, వీపనగండ్ల 38.5, రేవల్లి 37.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూలు జిల్లా కోడేరు మండలంలో 41.1, పెద్దకొత్తపల్లిలో 39.7, నాగర్‌కర్నూల్‌లో 39.6, అచ్చంపేటలో 39.4, కల్వకుర్తిలో 38.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో అత్యధికంగా 39.9 డిగ్రీలు, అడ్డాకులలో 39.8, సీసీకుంటలో 39.7, బాలానగర్‌లో 39.5, జడ్చర్లలో 37.8, భూత్పూర్‌లో 38 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో 36 డిగ్రీలు, మక్తల్‌లో 37 డిగ్రీలు, నర్వలో 35 డిగ్రీలు, కృష్ణలో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఉత్సవాలకు వేళాయె..

- ఈనెల 16 నుంచి ఉత్సవాలు
- అపర భద్రాద్రిగా పేరొందిన సిర్సనగండ్ల దేవాలయం


సిర్సనగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయం

చారకొండ, ఏప్రిల్ 12: రాష్ట్రంలో రెండో అపర భద్రాద్రిగా పేరు గాంచిన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిర్సనగండ్ల అయోధ్యనగర్(గుట్ట)పై వెలసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. శ్రీరామ నవమిని పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేస్తున్నారు. గుట్టపైన 200 వాహనాల పార్కింగ్ స్థలం సిద్ధం చేస్తున్నారు. హైమాస్ట్ లైట్లు, చలువ పందిళ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

ఏకశిలపై రాములోరి ఆలయం

300 అడుగులకుపైగా ఎత్తున్న కొండపై 60 ఎకరాలకుపైగా విస్తీర్ణం గల ఏకశిలపై సీతారామచంద్రస్వామి దేవాలయం ఉంది. దాంతో పాటు దత్తాత్రేయ మందిరం, ముక్కిడి పోచమ్మ, శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, రామకోటి స్థూపం, భక్తులు స్నానాలు చేసేందుకు రెండు కోనేర్లు, ఆలయానికి పడమరన ఎత్తయిన కొండపై అఖండ గుట్ట ఉంది. ఉత్సవాలకు ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలి రానున్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణం మాదిరిగానే ఇక్కడా సీతారాముల వివాహం అంగరంగ వైభవంగా జరుగుతుంది.

ఉత్సవాల వివరాలు

ఈనెల 16వ తేదీన మహా నివేదిక, మహా నీరాజనం, తీర్థ ప్రసాద వితరణ, ఎదురుకోళ్లు, స్వామివారికి పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 17న మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి మమ కల్యాణోత్సవం, హనుమత్‌సేవ, 18న చిన్న రథం(పూలతేరు,) 19న గరుడసేవ, 20న పెద్ద రథం(బ్రహ్మోత్సవం) 21 గజసేవ, దోపోత్సవం, నాగబలి, పూర్ణాహుతి, అభిషేకం, 22న శివదత్తాత్రేయ, పరుశరామ, పోచమ్మతల్లి దేవాలయాల్లో ప్రత్యేక అర్చనలు ఉంటాయి. అదే రోజు రాత్రి పల్లకీ సేవ, ద్వాదశ ఆరాధన, చక్రతీర్థం ఏకాంతసేవ కార్యక్రమాలతో స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

శ్రీరామ నవమిని పురస్కరించుకుని సిర్సనగండ్ల గుట్టపై జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. గుట్టపైన వాహనాలను నిలిపేందుకు పార్కింగ్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు కల్పిస్తున్నాం. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయాలి. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి.

- ఢేరం రామశర్మ, ఆలయ చైర్మన్

సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

నారాయణపేట ఏప్రిల్ 12: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నారాయణపేటకు రానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి దృష్టి సారించారు. సింగారం చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ స్థలాన్ని, నారాయణపేట క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభ స్థలాన్ని డీఎస్పీ లింగయ్య శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. వాహనాల పార్కింగ్, బారికేడ్ల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపుపై డీఎస్పీ సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లుకు సూచనలు ఇచ్చారు.


హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ లింగయ్య

పాలమూరుకు పురుడు పోసిందే నేను

- దేశంలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయింది
- ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పురుడుపోసిందే తానని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఆ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. అరుణమ్మ పోరాటం కారణంగా పాలమూరు-రంగారెడ్డి వచ్చిందని, ఆరోజు సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డితో కొట్లాడి సర్వే కోసం జీవో తెచ్చానని గుర్తు చేశారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సాగునీరు ఇవ్వాలని జూరాల నుంచి డిజైన్ చేస్తే.. శ్రీశైలం నుంచి నీరు తీసుకునేలా ఆ డిజైన్‌ను మార్చారన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జి చంద్రశేఖర్‌జి అధ్యక్షతన మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో మాట్లాడుతూ తనను ఓడించడానికి కుట్ర చేస్తున్నారని, తాను ఓడిపోతే తన కుర్చీ పీకేస్తారని, ఓడిపోతే ఇక్కడ ఎలాంటి అభివృద్ధి కాదని, తన గౌరవం పోతదని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆయన ఇదివరకు జిల్లాకు ఏమైనా పని చేశారా.. ప్రాజెక్టుల కోసం పోరాడారా?.. కరెంట్ కోసం ఉద్యమించారా? ఆయనకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మాట్లాడితే తాను పాలమూరు బిడ్డనని, ఇక్కడే కాలం చేస్తానని చెప్పుకునే ఆయన ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం కోసం ఎందుకు పోరాటం చేయలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చారని, ఇప్పుడేమో తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలిచి.. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఆరు గ్యారెంటీలు అమలవుతాయని చెబుతున్నారని అన్నారు. రాహుల్ ప్రధాని అయ్యేది, ఆరు గ్యారెంటీలు అమలయ్యేది లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ తుడిచి పెట్టుకుపోయిందన్నారు. మొన్న కర్ణాటకలో, తెలంగాణలో చావుతప్పి కన్ను లొట్టపోయి గెలిచిందన్నారు. కేసీఆర్ చెప్పిన అబద్దపు ప్రచారమే కాంగ్రెస్ చేస్తోందన్నారు. అమలుకాని హామీలిచ్చి, అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. దేశంలో బీజేపీకి వచ్చే 400 సీట్లలో మహబూబ్‌నగర్ కూడా ఉండాలన్నారు. బీజేపీఎల్పీ నాయకుడు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బిచ్చగాడిలా పొద్దున లేస్తే కేసీఆర్‌ను విమర్శిస్తున్నారు తప్ప ఎండాకాలంలో తాగునీటి పరిస్థితి, కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును ఏం చేయాలన్న ఆలోచన చేయడం లేదన్నారు. ప్రతీ బూత్‌లో సగం ఓట్లు బీజేపీకి పడేలా కార్యకర్తలు పనిచేస్తే అరుణమ్మ ఎంపీ అవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు బంగారు శృతి, రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, పద్మజారెడ్డి, కొండయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, నాగురావు నామాజీ, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పడాకుల బాలరాజు, రవీందర్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ :
9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

మద్దతు ధరకు
చట్టం తెస్తాం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



మిడ్జిల్ సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 12: కాంగ్రెస్ పార్టీ రేపు అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా రైతులు పండించే పంటలకు మద్దతు ధర కోసం చట్టబదత కల్పిస్తామని మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, సీడబ్ల్యూసీ ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కేసీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వంశీచంద్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలువనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

- మిడ్జిల్: మిడ్జిల్, ఊర్కొండ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వంశీచంద్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివాసేనరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి మిడ్జిల్ మండలంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం జడ్చర్ల నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి అధిక మెజారిటీ ఇవ్వాలన్నారు.
- కోయిలకొండ మండలం ఆచార్యపూర్‌లో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి వంశీచంద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో జరుగుతున్న ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు గురివింద గింజ నీతులు వల్లిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

WANTED
SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com
AJB-182035

EDUCATION
★ రెగ్యులర్ & డిస్టెన్స్ : డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. 3 నెలల్లో కోర్స్ పూర్తి. 8866977112, 339
AJH-14270

ప్రతి 4లైన్లకు 200/- రూ॥
3+1 Scheme
ప్రతి అదనపు లైను 45/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00
జీవీకే - మదీనగూడ 10.10,1.15,7.45,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి హైటెక్ 10.00,4.45,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50
సినిమూస్ - బాలానగర్ 1.30,7.50
సినిమూస్ - చందానగర్ 1.30,7.50
సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00pm
తాట్క్యారి - ఇసిఐఎల్ 6.00pm
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.25pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.50pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.55pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45am

SHIVA SAI FILMS 9030161717


SUPER HIT నేడే చూడండి



ఆర్తి 70 - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30 am
జెమిని 70 - మంచిర్యాల 11.00,2.00,6.00,9.00
సాయి దీలక్స్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం
SUMMER FAMILY ENTERTAINER




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound

విజయవంతమైన 3వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
ఇంద్ర పద్మావతి 70 ఎంఎం - కాచిగూడ 2.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,7.45
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 1.00,4.00,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.15,10.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.20,10.20
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.20
ఏషియన్ రాధిక - కాప్రా 1.40pm
మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.45,8.00
స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm
టివోలి - సికింద్రాబాద్ 10.40,7.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00pm

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.30,6.30
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర 70 ఎంఎం - కర్మన్‌ఘాట్ 2.15 pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,5.45,11.25
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 1.15,4.25,7.30,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,5.10
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 11.00,4.35
మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,5.10,8.00
సుధా - శాలిబండ 2.10,11.00
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,5.10,8.00
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.40,7.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.10,4.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.25
ఏషియన్ రాధిక - కాప్రా 4.40 pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15,10.30
బిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,7.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.00,7.00
స్కైమాల్ - సనత్‌నగర్ 7.30 pm
టివోలి - సికింద్రాబాద్ 4.50pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.30,9.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.50pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15,5.15,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20,10.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

పురాతన ఆలయాల్లో

గుప్తనిధుల తవ్వకాలు

బల్మూరు, ఏప్రిల్ 12 : నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగుల పెద్దగుడిబండ రామ లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారని ఆలయ అర్చకుడు విద్యాసాగర్ తెలిపారు. ఇదే ఆలయంలో గతంలో కూడా తవ్వకాలు జరిగాయని, వీటిపై ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. గ్రామంలో దాతల సహాయంతో ఆలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ వాటిని తొలగించి ఆలయ ప్రాంగణంలో విచ్చలవిడిగా తవ్వకాలను ప్రారంభించారు. తవ్వకాల్లో ఆలయం ముందు భాగంలో ఉన్న బండరాళ్లు తీయకపోవడంతో వారు విఫలమయ్యారని పూజారి తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కట్ చేసి గుప్తనిధులను తీసుకుందామనే ప్రయత్నం విఫలమైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



రామలింగేశ్వరస్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిన ప్రదేశం

యువకుడి అదృశ్యం, కేసు నమోదు



అశోక్ (ఫైల్)

మిడ్జిల్, ఏప్రిల్ 12 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం నాగసాల గ్రామంలో యువకుడు అదృశ్యమయ్యాడు. ఎస్సై చంద్ర మోహన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొగ్గు కవిత చిన్న కుమారుడు అశోక్ ప్రైవేటు ఉద్యోగి. ఈనెల ఒకటో తేదీన రోజుమాదిరిగానే ఉదయం 10 గంటలకు ఇంటి నుండి అన్నం తిని బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో తల్లి చుట్టుపక్కల బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం ఫిర్యాదు చేసిందన్నారు. కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బంగారు నగలతో యువతి..

మిడ్జిల్, ఏప్రిల్ 12 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(16) ఇంట్లో ఉన్న ఏడు తులాల బంగారు వస్తువులతో అదృశ్యమైందని ఎస్సై చంద్రమోహన్‌రావు శుక్రవారం రాత్రి తెలిపారు. గ్రామానికి చెందిన యువతి ఈనెల 11వ తేదీన తల్లిదండ్రులు మేకలను మేపేందుకు వెళ్లగా ఇంటి వద్ద ఉన్న నానమ్మకు చెప్పకుండా వెళ్లినట్లు తెలిపారు. రాత్రి తల్లిదండ్రులు ఇంటికి వచ్చే సరికి కూతురు కనిపించడంలేదని చుట్టుపక్కల ఇళ్లలో, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికిన ఫలితం లేకపోవడంతో యువతి తండ్రి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కాగా, గతంలో అదే గ్రామానికి చెందిన అబ్బాయితో యువతి వెళ్లగా కేసు నమోదైందని, ప్రస్తుతం అతనిపై అనుమానం ఉన్నట్లు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై చెప్పారు.

కలుగొట్ల గ్రామంలో వ్యక్తి..

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 12 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కలుగొట్ల గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్సై శ్రీనివాస్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెలుగు మధు భార్య చంద్రమ్మతో కలిసి 20 ఏళ్లుగా ఎర్రవల్లి మండల కేంద్రంలో నివాసం ఉంటు పండ్ల వ్యాపారం చేసేవారు. గతనెల 22వ తేదీన మధు తన తండ్రి వద్దకు వెళ్లి వస్తానని భార్యకు చెప్పి కలుగొట్ల గ్రామానికి వెళ్లాడు. ఈనెల ఆరో తేదీన మధు తండ్రి గోకారి చంద్రమ్మకు ఫోన్ చేసి నీ భర్త కనిపించ లేదా, నీవద్దకు వచ్చాడా అని ఆరా తీశాడు. రాలేదని తెలుపడంతో ఇరు కుటుంబీకులు వివిధ ప్రాంతాల్లో గాలించారు. మధు ఆచూకీ తెలియరాకపోవడంతో కుటుంబీకులు శుక్రవారం ఉండవెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 : మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 10:30 గంటలకు జరిగే సమావేశానికి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు

- ప్రభుత్వ భూముల్లోనే ఫిల్టర్ ఇసుక తయారీ
- కట్టడి లేక ఇష్టారాజ్యం
- క్షేత్ర స్థాయి అధికార యంత్రాంగం సహకరిస్తోందనే ఆరోపణలు
- ఇసుక తవ్వకాలతో ధ్వంసమవుతున్న చెక్‌డ్యామ్‌లు

మహబూబ్‌నగర్ రూరల్, ఏప్రిల్ 12 : మండలంలో ఫిల్టర్ ఇసుక అక్రమార్కులకు కట్టడి లేకుండా పోయింది. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో పోలీసులు, రెవెన్యూ అధికారుల పరస్పర సహకారంతో అక్రమార్కుల ఆగడాలు పెచ్చుమీరి పోతున్నాయి. కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులు పదేపదే హెచ్చరిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇసుక రవాణా ఆగడం లేదు. రెవెన్యూ అధికారులు, పోలీసులు అక్రమ తవ్వకాలు, రవాణాపై కనీస చర్యలు తీసుకోక పోవడంతో వాగులు స్వరూపం కోల్పోవడమే కాకుండా, భూగర్భజలాలపైనా ఆ ప్రభావం పడుతోంది. ఇసుక తవ్వకాల కోసం చెక్‌డ్యామ్‌లను సైతం ధ్వంసం చేస్తుండడం మాఫియా అరాచకానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇసుక మాఫియా తయారీపై కనీసం పర్యవేక్షణ లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



కోటకదిర వాగువద్ద ఫిల్టర్ ఇసుక కుప్పలు

ఇందుకు మహబూబ్‌నగర్ మండలంలోని ఇసుక రవాణా వ్యవహారం మాఫియాను తలపిస్తోన్న వైనానికి నిదర్శనంగా నిలుస్తోంది.

తవ్వకాలతో జీవం కోల్పోతున్న వాగులు

మండలంలోని కోటకదిరవాగు, మాచన్‌పల్లి, ఓబులాయపల్లి వాగు వరకు, రాంచంద్రాపూర్, మణికొండ, పోతన్‌పల్లి, జైనల్లీపూర్, కోడూరు, ఇప్పలపల్లి, జమిస్తాపూర్, లాల్యానాయక్ తండాలోని వాగులు అడ్డగోలు ఇసుక తవ్వకాలతో జీవం కోల్పోయాయి. ప్రధానంగా ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్నారు. ఆయా గ్రామాల పరిసర ప్రాంత సరిహద్దుల్లోని పట్టా భూముల్లో ఇసుక మేటలు వేసిందనే సాకుతో ఇసుక తవ్వకాలకు అనుమతులు తీసుకొని ఈ వాగుని అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. వాగుల్లో చెరువుల్లో ఎక్కడ వీలైతే అక్కడ అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమ ఫిల్టర్ ఇసుక తయారీపై పర్యవేక్షించేవారు లేకపోవడంతో ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారిందనే ఆరోపణలు రైతుల నుంచి వినవస్తోంది. మహబుబ్‌నగర్ పట్టణం, హైదరాబాద్‌కు చెందిన ఇసుక వ్యాపారులు, స్థానికులతో కలిసి ఈ తవ్వకాలు జరుపుతున్నారని ఆ గ్రామస్థులు పేర్కొంటున్నారు. మరోవైపు మహబూబ్‌నగర్ మండల వ్యాప్తంగా ఫిల్టర్ ఇసుక తయారీ, రవాణా సైతం భారీగా విస్తరించడంతో చిన్నచిన్న వాగులు, చెక్‌డ్యామ్‌లకు పెను ప్రమాదం ఏర్పడింది.

ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో సిబ్బంది కొరత ఉన్నందువల్ల ఫిల్టర్ ఇసుక దందా ఎక్కువైంది. మేమంతా పార్లమెంట్ ఎన్నికల హడావిడిలో ఉన్నాం.. మా ఆర్ఐల చేత ఫిల్టర్ ఇసుక తయారీ స్థావరాలను గుర్తించి తయారుచేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నిఘా పెంచుతాం, వాహనాలను సీజ్ చేస్తాం.

- సుందర్‌రాజ్, తహసీల్దార్, మహబూబ్‌నగర్ రూరల్

సీరియస్‌గా తీసుకోని అధికారులు

మండలంలో విచ్చలవిడిగా సాగుతోన్న ఫిల్టర్ ఇసుక తయారీ, వాగుల తవ్వకాలపై కలెక్టర్, ఎస్పీ సీరియస్‌గానే ఉన్నప్పటికీ వారి ఆదేశాలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటు అధికారపక్ష నాయకులు, అటు ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం పోలీస్, రెవెన్యూ ఈ రెండు శాఖల సహకారంతోనే మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు, ఫిల్టర్ ఇసుక తయారీ సాగుతోందని, క్షేత్ర స్థాయిలో అధికారులు సీరియస్‌గా స్పందించి అక్రమ రవాణా, తవ్వకాలను కట్టడి చేస్తే తప్ప జలవనరులకు భద్రత ఉండదని, భూగర్భజలాల కొరతకు పరిస్థితి దారి తీయక మునుపే అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కోటకదిర శివారులోని ఓ రైస్‌మిల్లు సమీపంలో టిప్పర్‌లోకి ఫిల్టర్ ఇసుకను నింపుతున్న దృశ్యం



మాచన్‌పల్లిగ్రామ శివారులో మోటార్లు పెట్టి ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్న దృశ్యం

రైస్‌మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 : సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందజేయని ఓ రైస్‌మిల్ యజమానిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామంలోని సాయికృష్ణ రైస్‌మిల్‌ను ఇటీవల కలెక్టర్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్‌మిల్ యజమాని రాజేందర్‌రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన రూ.1.8 కోట్ల విలువ గల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై సివిల్ సప్లై డీఎం దేవదాసుతో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్‌మిల్ యజమాని రాజేందర్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్ చేసి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎంఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, బియ్యం పంపిణీ చేయనందుకు కేసు నమోదు చేశామని, రైస్‌మిల్లర్లు సీఎంఆర్ బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య



రాత్లావత్ జ్యోతి (ఫైల్)

కోడేరు, ఏప్రిల్ 12 : ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నాగులపల్లి తండాలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రాత్లావత్ మిట్యానాయక్ కూతురు జ్యోతి(25) శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జ్యోతి హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ యువకుడితో జ్యోతికి పరిచయం ఏర్పడి ప్రేమలో పడ్డారని తెలిపారు. ఆ ప్రేమ పెళ్లి వరకు రాగా యువకుడి తల్లి, యువతి తల్లిదండ్రుల సమక్షంలో ఈనెల 21న పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే పెళ్లికి తొందర ఏముందని, తర్వాత చేసుకుందామని యువకుడు కాలయాపన చేయడంతో యువతి కలత చెంది క్షణికావేశంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. జ్యోతి మృతితో తల్లిదండ్రులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి



అరవింద్ (ఫైల్)

రేవల్లి, ఏప్రిల్ 12 : ట్రాక్టర్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన ఇద్దరు బాలురలో ఒక బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. వనపర్తి జిల్లా రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు అరవింద్(18), దీపక్(16) తాగునీటి కోసం గ్రామం నుంచి చెన్నారం గ్రామానికి వాటర్‌క్యాన్ తీసుకుని బైక్‌పై వెళ్తుండగా పెట్రోల్‌బంకు వద్ద పొలాల్లో నుంచి రోడ్డుపైకి ఎక్కుతున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అరవింద్ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కాగా, అరవింద్ వనపర్తిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇటీవలే ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసినట్లు తండ్రి బోయ బుడ్డయ్య తెలిపారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



లచ్చిరాంనాయక్ (ఫైల్)

చారకొండ, ఏప్రిల్ 12 : మద్యానికి బానిసై గొడవ పడుతున్న వృద్ధుడిని కుటుంబీకులు మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం నూకలచింతవాడిక తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన లచ్చిరాంనాయక్(62) తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈ విషయంపై వృద్ధుడిని కుటుంబ సభ్యులు మద్యం తాగొద్దని సూచించారు. దీంతో మనస్తాపానికి గురైన లచ్చిరాంనాయక్ తన వ్యవసాయ పొలంలో శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వెల్దండలోని యెన్నం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతుని భార్య ఇదివరకే మృతి చెందింది. వృద్ధుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సిలిండర్ పేలి ఇద్దరికి గాయాలు

చిన్నచింతకుంట, ఏప్రిల్ 12 : మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డెమాన్ గ్రామంలోని ఓ ఇంట్లో సిలిండర్ పేలింది. ఈ ఘటనలో తల్లి, కుమారుడికి గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఈరమ్మ ఇంట్లో శుక్రవారం ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. ప్రమాదంలో ఈరమ్మ ముఖానికి తీవ్ర గాయాలు కాగా, ఇంట్లో ఉన్న కుమారుడు సంతోష్ చేతికి గాయమైంది. స్థానికులు, కుటుంబ సభ్యులు వారిని మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు.

పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీకి..

అయిజ, ఏప్రిల్ 12 : ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీ ఈరన్నగౌడుకు స్వల్ప గాయాలయ్యాయి. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం సంకాపూర్ గ్రామానికి చెందిన ఈరన్నగౌడు రోజుమాదిరిగానే శుక్రవారం గ్రామంలోని పెద్దబావి చెక్‌డ్యాం వద్ద జరుగుతున్న పూడికతీత పనులకు కూలీగా వెళ్లాడు. మట్టి దిబ్బపై నిలబడి పనిచేస్తున్న క్రమంలో కాలు జారి మట్టి దిబ్బ పైనుంచి కింద పడ్డాడు. దీంతో రెండు చోట్ల కాలు విరిగినట్లు క్షేత్ర సహాయకుడు ఉత్తనూరయ్య తెలిపారు. సీనియర్ మేటీ నాజరాజు, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్‌కు సమాచారం ఇవ్వగా వారు పరిశీలించి చికిత్స కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలుశిక్ష

కల్వకుర్తి, ఏప్రిల్ 12 : మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి న్యాయాధికారి జైలుశిక్ష విధించినట్లు కల్వకుర్తి ఎస్సై జి.మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. అతిగా మద్యం తాగి వాహనాన్ని నడిపిన శ్రీనివాస్‌కు మూడురోజులు, శివప్రసాద్‌కు రెండురోజులు జైలు శిక్ష న్యాయాధికారి కావ్య విధించారని ఎస్సై వివరించారు. కోర్టు సిబ్బందిని, బ్లూకోల్టు సిబ్బందిని కల్వకుర్తి సీఐ పి.నాగార్జున అభినందించారని తెలిపారు. కల్వకుర్తిలో ప్రతీరోజు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఆయన సూచించారు.

ఇంట్లో చోరీ, బంగారు, వెండి, నగదు అపహరణ

పెంట్లవెల్లి, ఏప్రిల్ 12 : ఇంట్లో చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రామన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి గ్రామానికి చెందిన తాల ఎల్లమ్మ శుక్రవారం ఇల్లు మూసుకుని పని మీద బయటికెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాను పగలకొట్టి రెండు తులాల బంగారం, ఐదు తులాల వెండి, రూ.20 వేల నగదును అపహరించారు. ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు క్లూస్‌టీమ్ సహాయంతో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



దొంగతనం జరిగిన చోట పరిశీలిస్తున్న క్లూస్‌టీమ్

అనారోగ్యంతో
మతిస్థిమితం లేని మహిళ మృతి

మక్తల్, ఏప్రిల్ 12 : ఓ మతి స్థిమితం లేని మహిళ అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటన వివరాలిలా ఉన్నాయి. రాయచూరుకు చెందిన శివమ్మ(50)ను నారాయణపేటకు చెందిన ఓ వ్యక్తితో రెండవ వివాహం జరిపించారు. గత ఐదేళ్ల క్రితం కుటుంబ కలహాలతో విడిపోయి మక్తల్ పట్టణంలో భిక్షాటన చేస్తూ వ్యవసాయ మార్కెట్ పరిసరాల్లో మతిస్థిమితం లేకుండా తిరుగుతుండేది. ఈ క్రమంలో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి ఓ కూతురు ఉన్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

ఇటిక్యాల, ఏప్రిల్ 12 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది ట్రాక్టర్లు శుక్రవారం ఉదండాపురం-పెద్దదిన్నె గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వానికి చెందిన మట్టిని సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్నట్లు ముఖ్య సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎనిమిది మంది డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భర్తపై దాడి చేశారంటూ భార్య ఫిర్యాదు

దరూరు, ఏప్రిల్ 12 : జోగుళాంబ గద్వాల జిల్లా దరూరు మండలం ర్యాలంపాడు గ్రామంలో తన భర్తపై అకారణంగా దాడి చేశారంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోవిందు ఈనెల తొమ్మిదో తేదీన గ్రామంలో ఉండే టీ కొట్టు వద్దకు టీ తాగేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో టీ కొట్టు యజమానులు సురేష్, దరెప్ప, జూలీ అనే వ్యక్తులతో గోవిందుకు చిన్నపాటి ఘర్షణ జరిగి తోపులాట జరిగింది. అనంతరం తన భర్తపై దాడి చేసిన ముగ్గురి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గోవిందు భార్య అఖిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తమ్ముడిపై దాడి చేసిన
అన్నపై కేసు నమోదు

ఉప్పునుంతల, ఏప్రిల్ 12 : బోరు విషయంలో తమ్ముడిపై దాడి చేసిన అన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన గుండమోని ఖాసీం తన అన్నదమ్ముళ్లు ముగ్గురి పొత్తుల వ్యవసాయ పొలంలో బోరు వేశారు. కాగా, బోరు నీటిని ముగ్గురు వాడుకుంటున్నారు. శుక్రవారం ఖాసీం బోరు పెట్టడానికి వెళ్లగా రెండో అన్న గుండమోని రాములు తమ్ముడు ఖాసీంపై దుర్భాషలాడుతూ కర్రతో తలపై దాడి చేశాడు. ఖాసీం ఫిర్యాదు మేరకు రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాత కక్షలతో
వ్యక్తులపై దాడి, కేసు నమోదు

గద్వాల క్రైం, ఏప్రిల్ 12 : పాత కక్షలను మనసులో ఉంచుకొని బేకరీ నిర్వాహకులపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి బాధితులు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గద్వాల జిల్లా కేంద్రంలోని రాతిబుర్జు సమీపంలో ఉన్న ఓ బేకరీ యజమానులైన ఫరీద్, అబ్దుల్ రషీద్ అనే వ్యక్తులు గురువారం రాత్రి బేకరీని మూసివేస్తుండగా గంజిపేటకు చెందిన శివమణి, మియ్యా, ఉసేన్‌తో పాటు మరికొందరు కలిసి తమపై దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. అయితే గతంలో వీరి మధ్య ఉన్న పాత గొడవలను మనస్సులో పెట్టుకొని మద్యం మత్తులో ఉన్న వీరు బేకరీ యజమానులపై విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేసి గాయపర్చినట్లు బాధితులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొల్లాపూర్, ఏప్రిల్ 12 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి, నార్లపూర్, మాచినేనిపల్లి, జవాయిపల్లి గ్రామాల్లో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో రబీ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ ఏ-గ్రేడ్ రకం వరికి రూ.2203, బి-గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2183 మద్దతు ధర ఇస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఏపీఎం సరాయి తిరుపతయ్య పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజారంజక పాలన

- ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించిన మల్లురవి
- మద్దిమడుగు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి

అచ్చంపేట/మన్ననూర్/ఉప్పునుంతల, ఏప్రిల్ 12 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి శుక్రవారం తన ఎన్నికల ప్రచారాన్ని అచ్చంపేట నియోజకవర్గం మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయం నుంచి మొదలు పెట్టారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మొదటి రోజు పదర మండలంలోని మద్దిమడుగు, మారెడుగు, ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంకుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. గతంలో ఎంపీగా పనిచేశానని, నల్లమల ప్రజలు నాకు సుపరిచితులని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అచ్చంపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మల్లురవి గెలుపు ఎంతో అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోపతయ్య, రాజేందర్, రామనాథం, గౌరీశంకర్, గోపాల్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు. కాగా, శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచార రథం మన్ననూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మద్దిమడుగు, శ్రీశైలం, హైదరాబాద్ ప్రధాన కూడలిలో నిర్వహించిన రోడ్ షోలో డాక్టర్ మల్లురవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు దాసరి శ్రీనివాసులు, దాసరి బాలమ్మ, కోఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పునుంతలలో నిర్వహించిన ప్రచారంలో మల్లురవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలుపరిచామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కట్టా అనంతరెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఎంపీపీ అరుణ, సరిత, నర్సింహ్మారావు, జడ్పీటీసీ సభ్యుడు అనంతప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

షెడ్ మాయం

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 12 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం బొంకురు గ్రామంలో గ్రామ ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన వేస్ట్ మెనేజ్‌మెంట్ షెడ్ ప్రస్తుతం కన్పించడం లేదు. గత నాలుగు సంవత్సరాల క్రితం రూ.2.50 లక్షల నిధులతో షెడ్‌ను ఏర్పాటుచేశారు. దాదాపు లక్ష రూపాయల విలువ చేసే షెడ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకుపోయారా, లేక ఎవరైనా తీసుకెళ్లారా అని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏమేమైనా ప్రజాధనాన్ని తీసుకువెళ్లడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బొంకూరులో షెడ్ లేకుండా ఉన్న దృశ్యం



చిరుత పంజాకు మరో ఆవుదూడ బలి

- కీమ్యాతండాలో ఘటన, భయం గుప్పెట్లో ప్రజలు

బిజినేపల్లి, ఏప్రిల్ 12 : నెలరోజులుగా చిరుతల సంచారంతో బెంబేలెత్తుతున్న అటవీ పరిసర ప్రాంత తండాల గిరిజనులకు ఆవుదూడలపై పంజా విసిరి ఎత్తుకెళ్లి చంపుక తింటున్న ఘటనలు వరుసగా జరగడంతో బయటకు వచ్చేందుకు గజగజ వణుకుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం కీమ్యాతండాలోని ఓ పొలంలో కట్టేసిన ఆవుదూడను చిరుతపులి ఎత్తుకెళ్లి సగం తిని వదిలేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. కీమ్యాతండాకు చెందిన పరుశనాయక్ రోజులాగే గురువారం రాత్రి కూడా పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం పొలం వద్ద ఆవుదూడ కన్పించకపోవడంతో చుట్టుపక్కల గాలించగా సగం తిని వదిలేయగా చనిపోయిన దూడను చూసి భయంతో పరుగెత్తుకుంటూ తండాకు వచ్చి విషయాన్ని ఫారెస్టు అధికారులకు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన సెక్షన్ ఆఫీసర్ చంటి, బీట్ ఆఫీసర్ మోహన్‌లు చిరుతపులి రాత్రిళ్లు ఆహారం, నీటి కోసం అటవీ పరిసరాల్లో ఉండే పొలాలకు వస్తున్నాయని, పశువులను ఇంటి వద్దే కట్టేసుకోవాలని పలుమార్లు హెచ్చరించినా కొందరు అలసత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు.

మంటల్లో చిక్కుకొని మూడు మేకల మృతి

- 15 మేకలకు తీవ్ర గాయాలు

గద్వాల, ఏప్రిల్ 12 : మంటలు చిక్కుకొని మూడు మేకలు మృతి చెందగా, 15 మేకలు తీవ్రంగా గాయపడిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలోని రేవల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, బాధిత కాపరి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజగోపాల్ తనకున్న 18 మేకలను మేపడానికి గ్రామం నుంచి మల్దకల్ మండలం ఎల్కూర్ వరకు తోలుకుపోయాడు. శుక్రవారం వాగు పక్కన రైతులు పొలాన్ని శుభ్రం చేస్తూ చెత్తాచెదారానికి నిప్పు పెట్టారు. మంటలు వాగు వరకు వెళ్లాయి. అయితే వాగులో మేకలను వదిలిన రాజగోపాల్ నీడ కోసం దగ్గర్లోని ఓ చెట్టు కింద నిలబడ్డాడు. అగ్నికీలలు కాస్తా మేకలను చుట్టుముట్టాయి. చుట్టూ జమ్ము మొలిచి మంటలు ఎగిసిపడగా బయటకు రాలేని స్థితిలో మూడు మేకలు అక్కడికక్కడే మృతి చెందగా, 15 మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. మేకల యజమాని రాజగోపాల్ అమాయకుడు కాగా, అతని ఇద్దరి పిల్లలు దివ్యాంగులు. రెక్కాడితే గానీ డొక్కాడని ఈ కుటుంబం మేకలను కోల్పోవడంతో రోడ్డున పడ్డారని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నగదు, మద్యం పట్టివేత



నారాయణపేట శివారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న ఎస్సై

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 : పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో నగదు, మద్యం పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాదగిరి జిల్లా దుప్పల్లి గ్రామానికి చెందిన కాలప్ప అనే వ్యక్తి శుక్రవారం నారాయణపేటకు వస్తుండగా జలాల్పూర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించగా అతని వద్ద రూ.96,400 నగదు ఉందని, నగదుకు సంబంధించి ఎలాంటి రశీదు లేకపోవడంతో సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి పంపించినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా, నారాయణపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుర్మిట్కల్ తాలుకా గొడిగనూరు గ్రామానికి చెందిన మాలప్ప అనే వ్యక్తి నారాయణపేట నుంచి తన గ్రామానికి మద్యం తరలిస్తుంటే నారాయణపేట శివారులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి, 11.7 లీటర్ల లిక్కర్ పట్టుకున్నట్లు చెప్పారు. లిక్కర్ విలువ రూ.2,925 ఉంటుందని తెలిపారు.

మద్యం పట్టివేత

ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తాడూరులో పోలీసులు మద్యాన్ని పట్టుకున్నారు. శుక్రవారం ఎస్సై లెనిన్ తన సిబ్బందితో కలిసి గ్రామంలోని బొట్కే నరేందర్ కిరాణ షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపులో ఉన్న 13 బీర్లను స్వాధీనం చేసుకొని నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి పట్టివేత, యువకుడి రిమాండ్

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 12 : అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకుడు దొడ్ల విశ్వస్వరూప్(25) అనే యువకుడిని పట్టుకుని గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన దొడ్ల విశ్వస్వరూప్ నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుంటే పట్టుకుని తనిఖీ చేయగా అతని వద్ద 30గ్రాములు గంజాయి లభించినట్లు తెలిపారు. అతన్ని పూర్తిస్థాయిలో విచారించగా హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి గంజాయిని తాను తాగేందుకు తెచ్చుకున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గంజాయిని తరలిస్తున్న యువకుడితో ఎస్సై గోవర్ధన్

పుస్తకాలు జ్ఞాన దీపికలు

- సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్



స్టడీ సెంటర్ నిర్వాహకులకు పుస్తకాలు అందజేస్తున్న సాహితీ కళావేదిక ప్రతినిధులు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 12: పుస్తకాలు విజ్ఞాన దీపికలని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలో విన్నర్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయానికి శుక్రవారం వారు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానానికి ప్రతీకలని పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారి కోసం తమ సంస్థ పక్షాన వంద పుస్తకాలను అందజేస్తున్నామని తెలిపారు. వనపర్తి విద్యాపర్తిగానే గాక విజేతలపర్తిగా నిలవాలని శంకర్ గౌడ్ ఆకాంక్షించారు. గ్రంథాలయ నిర్వాహకుడు విజయ్ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక సభ్యులు బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్, బొజ్జిబాబు, రామ్మోహన్, ఈశ్వర్, వరుణ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రవి నాయక్



రవి నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 12: మండలంలోని వెనికితండాకు చెందిన కేతావత్ రవినాయక్‌ను బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారాయణ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. గిరిజన తండాల్లోని ప్రతీ గడపకు బీజేపీ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. గిరిజన తండాల్లో బీజేపీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మండల కన్వీనర్ బుచ్చిబాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు



అమరచింతలో చేతి పంపు రిపేర్ చేస్తున్న సిబ్బంది

అమరచింత, ఏప్రిల్ 12: అమరచింత పట్టణంలోని వివిధ కాలనీలలో శుక్రవారం తాగునీటి బోర్లకు మునిసిపల్ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. ఇటీవల నాలుగో వార్డు, ఐదో వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో తాగునీటి బోర్లు, మరమ్మతుకు రావడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్లు మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు మరమ్మతు చేయించారు.

అక్రమార్కుల ఆట కట్టించాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12: అక్రమ సంపాదనకు అలవాటు పడి ఇసుక, మట్టి మాఫియా చేస్తున్న అక్రమార్కుల ఆట కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట, ముబ్బు గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయకపోతే ఐదేళ్ల తరువాత వనపర్తి చుట్టూ గుట్టలు ఉండేవని చెప్పుకునే దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇసుక, మట్టి, కట్టెల మాఫియా వల్ల ప్రకృతి వినాశనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీర్లగుట్ట వెనక 974 సర్వే నెంబరులో దాదాపు 1,500 ట్రిప్పుల మట్టిని మాయం చేశారని, అదేవిధంగా ముబ్బుగుట్ట ప్రాంతాన్ని లేకుండా చేస్తున్నారని తెలిపారు. అక్రమార్కులు ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వంలోకి మారుతూ వారి అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రకృతిని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న మట్టి మాఫియాపై కలెక్టర్ ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు గోపాలకృష్ణ, శివ, రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు

వీపనగండ్ల, ఏప్రిల్ 12: తాగునీటి అవసరాల కోసం మండలానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంపత్‌రావుపల్లి గ్రామానికి రూ. 4లక్షలు, తూముకుంటకు రూ. 4.5లక్షలు, బొల్లారానికి రూ. 4.90 లక్షలు, కల్వరాలకు రూ. 3.50లక్షలు, ఒంటిగుంట తండాకు రూ. 3.10 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వినియోగిస్తామని తెలిపారు. పలు కాలనీలలో పైపులైన్ వేయాల్సి ఉందన్నారు. పనులు త్వరగా పూర్తి చేయించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు.

సీసీ కెమెరాలకు మరమ్మతులు



సీసీ కెమెరాలను మరమ్మతు చేస్తున్న టెక్నీషియన్

పెబ్బేరు, ఏప్రిల్ 12: పెబ్బేరు మండలంలోని సీసీ కెమెరాలను టెక్నీషియన్ల సాయంతో పోలీసులు శుక్రవారం మరమ్మతులు చేయించారు. పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో సీసీ కెమెరాల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో గతంలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ పర్యవేక్షణ లోపంతో పని చేయడం లేదు. దీని వల్ల నేరాలను గుర్తించడానికి ఇబ్బందిగా మారింది. సీసీ కెమెరాలు సరిగా పని చేస్తే అసాంఘీక శక్తులను గుర్తించే వీలవుతుంది. కాబట్టి సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉండాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేత జట్టుతో టోర్నమెంట్ నిర్వాహకులు

శ్రీరంగాపురం, ఏప్రిల్ 12: మండలంలోని జానంపేటలో ఉగాది సందర్భంగా నిర్వహించిన జేపీఎల్-10 క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ. 15వేలు అందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నగౌడ్, నాయకులు ఉమర్, ఆశన్న, విజయ్ కుమార్‌రెడ్డి, నరసింహ, ఇమ్రాన్, శివకుమార్, నాగరాజు, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

‘ప్రేరణ ఉత్సవ్’తో మేధస్సుకు పదును

- విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం - 9, 10, ఇంటర్ విద్యార్థులకు సదవకాశం

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 12: విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టి వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 9, 10, ఇంటర్ చదివే విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసేవిధంగా ప్రేరణ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ఆదర్శ, గురుకుల, ప్రైవేటు పాఠశాలలోని, జూనియర్ కళాశాలలోని విద్యార్థులు ప్రేరణలో భాగస్వామ్యం చేశారు. ప్రేరణ ఉత్సవ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వికసిత్ భారత్ సమాజం, దేశ అభివృద్ధికి నా సహకారం వంటి అంశాలపై వ్యాసరచన, కవితలు, కథలు, పాటలు, చిత్రలేఖనం వంటి పోటీలను పాఠశాల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తారు. పాఠశాల, కళాశాల స్థాయిలో ఒక బాలుడు, ఒక బాలికను ఎంపిక చేసి జిల్లా విద్యాశాఖ అధికారికి వివరాలు అందించాలి.

జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్

వనపర్తి జిల్లాలో పాఠశాల స్థాయిలో ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులను దేశం పట్ల నా వైఖరి, దేశ అభివృద్ధికి నా సహకారం, వికసిత్ భారత్ అనే అంశాలపై ప్రేరణ పోటీలను వట్టెం నవోదయ పాఠశాలలో నిర్వహించి జిల్లా స్థాయిలో ప్రతిభ ఆధారంగా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను గైడ్ టీచర్‌గా నియమిస్తారు. జిల్లాస్థాయిలో ప్రేరణకు ఎంపికైన విద్యార్థులకు గుజరాత్ రాష్ట్రంలోని వాద్‌నగర్ వెర్నాక్యులర్ పాఠశాలలో భారత ప్రధాని మోదీ విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో వేసవిలో ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది మెంటార్లు విద్యార్థులకు అన్ని రకాల నాగరికతలపై ఐదురోజుల పాటు నిపుణుల ప్రసంగాలు, రెండు రోజులు క్షేత్రస్థాయి సందర్శన చేయిస్తు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేలా కృషి చేస్తారు.

ప్రేరణ పాఠ్యాంశాలు

భారతీయ దేశ విజ్ఞానం, సాంకేతిక సృజనాత్మకత, స్ఫూర్తిదాయకమైన భారతీయ నాయకులు, క్షేత్ర సందర్శనలు, యోగ, మెడిటేషన్ ప్రేరణ కార్యక్రమం లక్ష్యాలు దేశ చరిత్ర సాంస్కృతిక వారసత్వంపై అవగాహన, దేశం కోసం నేను ఏం చేయగలను అనే విషయాలను విద్యార్థులు అన్వేషిస్తారు.



గుజరాత్ రాష్ట్రంలోని వాద్‌నగర్ పాఠశాల

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయుక్తం



తొలిసారిగా కేంద్ర విద్యాశాఖ ప్రవేశ పెట్టిన ప్రేరణ ఉత్సవ్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయుక్తంగా మారుతుంది. ప్రతీ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులను పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాము. అనంతరం జిల్లాస్థాయిలో ఎంపిక నిర్వహిస్తారు. ప్రేరణకు ఎంపికైన విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్ నమోదు చేయాలని హెచ్‌ఎంలకు సూచించాము. వేసవిలో అందించే ప్రేరణతో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుంది.

- గోవిందరాజులు, డీఈవో, వనపర్తి

ప్రతీ పాఠశాల భాగస్వామ్యం ఉండాలి



ప్రేరణ కార్యక్రమంలో ప్రతీ పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలి. పాఠశాల స్థాయిలో ఎంపికల అనంతరం జిల్లాస్థాయి పోటీలను వట్టెం నవోదయ పాఠశాలలో నిర్వహిస్తారు. ప్రేరణలో నిర్వహించే పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని హెచ్‌ఎంలకు సూచనలు చేశాం.

- మహానంది, అకాడమిక్ మానిటరింగ్ అధికారి, వనపర్తి

బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు



రుక్కన్నపల్లిలో జలాభిషేకం చేయడానికి కలశాలతో వెళ్తున్న మహిళలు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 12: మండలంలోని రుక్కన్నపల్లిలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొడ్రాయి ఏర్పాటు చేసే ప్రాంతంలో పందిరి వేసి కొత్త బొడ్రాయికి మహిళలు జలాభిషేకం చేశారు. వేద పండితులు హోమం, కలశ పూజ నిర్వహించారు. సాయంత్రం బొడ్రాయిని భజన కీర్తనలతో గ్రామంలో ఊరేగించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం బొడ్రాయి ప్రతిష్ఠ, జలాభిషేకం, క్షీరాభిషేకం, గ్రామ మహిళలు బోనాలతో నైవేద్యం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

కొత్తకోటలో..

కొత్తకోట : మండలంలోని నాటవెల్లిలోని పురాతన దేవాలయాన్ని పునర్నిర్మాణం చేశారు. నేడు సీతా రామాంజనేయ, ధ్వజస్తంభ, నాభిశిల ప్రతిష్ఠ పూజలు ప్రారంభమవుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మహాగణపతి పూజ, ఆదివారం హోమం, సోమవారం సీతారామలక్ష్మణ ఆంజనేయ, ధ్వజ స్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ, మంగళ వారం భజనలు, బుధవారం సీతారామ కల్యాణం ఉంటుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం ఉంటుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నగేష్ తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ఏఐసీసీ రాష్ట్ర హెల్త్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యారెడ్డి



రోగులకు అందుతున్న సేవలను వైద్యులతో అడిగి తెలుసుకుంటున్న జిల్లెల ఆదిత్యారెడ్డి

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 12: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఏఐసీసీ రాష్ట్ర హెల్త్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిని ఆయన పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రికి కావాల్సిన వనరులు, వైద్యుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై నమ్మకంతో ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, జిల్లా అస్పత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇప్పటికే మాతా శిశు సంరక్షణ కేంద్రంలో కాన్పుల సంఖ్యను గణనీయంగా పెంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు, ఆర్‌ఎంవో ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, అక్షయ్‌కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, రోహిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పేపర్లు ఉంటేనే వాహనాలు కొనాలి



కార్డెన్ సెర్చ్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ

గోపాల్‌పేట, ఏప్రిల్ 12: ప్రజలు వాహనాలు కొనుగోలు, విక్రయించేటప్పుడు వాహనాలకు సంబంధించిన ఆర్‌సీ, లైసెన్స్, టాక్స్, బీమాకు సంబంధించిన పేపర్లు తప్పనిసరిగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐ నాగభూషణరావు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. హనుమాన్ల గడ్డలో సరైన పత్రాలు లేని వాహన యజమానులకు అవగాహన కల్పించారు. వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు వాటి పత్రాలు తప్పనిసరిగా ఉంటేనే కొనుగోలు చేయాలని, చోరీకి గురైన వాహనాలను నకిలీ ఆర్‌సీలు పెట్టి అమ్ముతుంటారని తెలిపారు. అటువంటి సమయంలో ఆర్‌టీవో ఆఫీస్‌లో చెక్ చేసుకుని వాహనాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొన్నిసార్లు వాహనం మీద ఉన్న కేసులు తీసుకున్న వాహనదారునిపై ఎఫ్ఐఆర్ నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో టూ వీలర్‌కు హెల్మెట్, ఫోర్ వీలర్‌కి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



నాగసానిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

వనపర్తి రూరల్, ఏప్రిల్ 12: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతీ ఓటరుకు అవగాహన కల్పించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే 30 రోజులు బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. ప్రతీ ఇంటిని, ప్రతీ ఓటరును మూడు పర్యాయాలు కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మండల ఇన్‌చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలరాజు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో..

శ్రీరంగాపురం : మూడోసారి నరేంద్ర మోదీయే ప్రధాని అవుతారని బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగసానిపల్లిలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ పదేళ్ల పాలనలో గ్రామీణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, దేశంలో ఎవరూ చేయని అభివృద్ధి నరేంద్రమోదీ చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నాగర్‌కర్నూల్ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గెలిపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బీజేపీ నాయకులు వెంకటస్వామి, విరాట్, చరణ్ ఉన్నారు.

పాఠశాల ప్రహరీకి మరమ్మతు చేయాలి



పడిపోయిన పాఠశాల ప్రహరీ

పెబ్బేరు, ఏప్రిల్ 12: పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీని మరమ్మతు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రహరీ చాలా చోట్ల పడిపోవడంతో పాఠశాల ఆవరణలోకి పందులు వస్తున్నాయని, దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రహరీ సరిగా లేకపోవడం వల్ల ఆకతాయిలు పాఠశాల ఆవరణలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పడిపోయిన ప్రహరీని మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు భద్రతేదీ..?

- తరగతి గది తలుపులు, బెంచీలు విరగొట్టిన దుండగులు



అమరచింత హై స్కూల్లో దుండగులు విరగొట్టిన బెంచీలు



అమరచింతలో హై స్కూల్ తరగతి గదుల దుస్థితి

అమరచింత, ఏప్రిల్ 12: ప్రభుత్వ పాఠశాలలకు భద్రత కరువైంది. నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో పాఠశాలలోని విలువైన వస్తువులను ధ్వంసం చేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి అమరచింత పట్టణ మధ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాల తలుపులు, బెంచీలను గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారు. పోకిరీలు తరచు పాఠశాల భవనాల కిటికీలు, తలుపులు విరగకొట్టడంతో పాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పాఠశాల ఆవరణలో మద్యం తాగి సీసాలను అక్కడే పగులగొట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా పాఠశాలలో కంప్యూటర్లు, టీవీ, రికార్డులతో పాటు విలువైన సామాగ్రి సైతం ఉండడంతో రాత్రివేళలో వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీజేపీ సదస్సుకు తరలిన నాయకులు

అమరచింత, ఏప్రిల్ 12: పాలమూరులో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి సదస్సుకు ఆ పార్టీ అమరచింత నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మేర్వ రాజు మాట్లాడుతూ.. మోదీ మూడోసారి ప్రధాని కావాలంటే ఎంపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు. పాలమూరు సదస్సుకు తరలిన వారిలో క్యామ భాస్కర్, నరాల నారాయణ, మరాఠి అశోక్, హరీశ్, నరాల సిద్దు, రాములు, భీమిరెడ్డి, రాకేష్ శెట్టి, మేర్వ అనిల్, గోవర్ధన్, క్యామ భరత్, అర్జున్, నరేష్, బాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : పాలమూరు పట్టణంలో నిర్వహించిన బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆత్మకూరు బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బూత్ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పాలమూరులో నిర్వహించిన సమావేశానికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి హాజరై ప్రసంగించారని తెలిపారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు సద్దల వెంకటరమణ, ఎద్దుల రాజు, బాలకృష్ణ, సూరి, అశోక్, చందు , రాముతో పాటు పలువురు తరలివెళ్లారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ఆత్మకూరు, ఏప్రిల్ 12: జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు శుక్రవారం గ్రామీణ వైద్యుడు వెంకటేష్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు వడదెబ్బకు గురికాకుండా మధ్యాహ్నం 12 గంటల వరకు ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లన్న, రాంరెడ్డి ఉన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

పాన్‌గల్, ఏప్రిల్ 12: అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ నెల 15వ తేదీ లోపు ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రఘు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితా బూతు లెవెల్ ఆఫీసర్ల దగ్గర అందుబాటులో ఉందన్నారు. ప్రతీ ఒక్కరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలన్నారు.

నేడు బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

కొత్తకోట, ఏప్రిల్ 12: మదనాపురం, కొత్తకోట మండలాల్లో శనివారం బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఉంటుందని అసెంబ్లీ కో కన్వీనర్ కౌన్సిలర్ భరత్‌భూషణ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. కొత్తకోట పట్టణ, కొత్తకోట, మదనాపురం మండలంలోని బూత్ స్థాయి కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థులకు సన్మానం

పెబ్బేరు, ఏప్రిల్ 12: ఇటీవల విడుదలైన సీవోఈ ప్రవేశ పరీక్షలో పెబ్బేరు పట్టణ అంబేడ్కర్‌నగర్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు మేఘవర్షిత, గాయత్రి, రాంచరణ్, జశ్వంత్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు సాయినాథ్, సంతోష్, నంది, శివశంకర్, మందాపురం రాములు, నవీన్, అనిల్, అంబేడ్కర్ యువజన సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.